



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం | 17 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 5

# గుండెపోటుతో ఐదేళ్ల చిన్నారి మృతి

**జమ్మికుంట, అక్టోబర్16 (ప్రజాజ్యోతి):**

ఐదేళ్ల చిన్నారి గుండెపోటుతో మరణించిన ఘటన జమ్మికుంట పట్టణంలో చోటు చేసుకుంది..పాపా తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమాట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన మేడిపల్లి జామున రాజు గత 3నెలల క్రితం బ్రతుకు దేరువు నిమిత్తం జమ్మికుంట పట్టణంలో అద్దెకు ఉంటూ ఓ ప్రవేట్ ఫైనాన్స్ సంస్థలో పనిచేస్తూ కుటుంబపోషన చేస్తున్నట్లు తెలిపారు..రాజు జామున దంపతులకు కొడుకు రిశ్విత్ 7సంవత్సరాలు, కూతురు ఉక్కులు 5సంవత్సరాల ఇద్దరు పిల్లలు కాగా దసరా సెలవుల అనంతరం పాఠశాలలు పున:ప్రారంభం కాగా ఉదయం ఇద్దరిని పాఠశాలకు తీసుకెళ్తున్నక్రమంలో చిన్నారి ఉక్కులు కళ్లు తిరుగుతున్నాయని చెప్పిందని వెంటనే చిన్నారిని స్థానిక పిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లగా హన్మకొండకు రిఫర్ చేశారని అన్నారు.హన్మకొండలోని ప్రవేట్ హాస్పిటల్ లో వైద్యులు వైద్యపరీక్షలు చేస్తుండగానే ఉక్కులు మృతి చెందిందని కన్నీరుమున్నీరుగా విలపించారు.. ఆమెకు పుట్టినప్పటి నుండే గుండె సంబంధిత సమస్యలు ఉండొచ్చని వైద్యులు అన్నారని, కానీ చిన్నారి ఉక్కులు చిన్ననాటి నుండి అన్ని విషయాలలో చురుకుగా ఉంటూ ఆడుకునేదని ఎప్పుడు గుండె సంబంధిత సమస్యలు ఉన్నట్టుగా కనిపించలేదని తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోధిస్తున్నారు..దీనితో వారి స్వగ్రామం పంగిడిపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి..



# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి...

**కరీంనగర్ నగరపాలక సంస్థ ను సందర్శించిన సీడీఎంఏ అధికారి వీ పి గౌతమ్ ఐఏఎస్**

**నగరపాలక సంస్థ కార్యాలయంలో సీడీఎంఏ అధికారి గౌతమ్ ఐఏఎస్ ను కలిసిన పాలకవర్గ సభ్యులు**


**నగర అభివృద్ధి పనులు, నిధుల విడుదల పై మేయర్ యాదగిరి సునీల్ రావు లెటర్ ప్యాడ్ తో వినతి పత్రం అందించిన పాలకవర్గం**

**సానుకూలంగా స్పందిచి... హామీ ఇచ్చిన డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి గౌతమ్ ఐఏఎస్**

**ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో**

కరీంనగర్ లో బుధవారం రోజు సీడీఎంఏ అధికారి గౌతమ్ ఐఏఎస్ పర్యటించారు. నగరపాలక సంస్థ ను సందర్శించి కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అదనపు కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్ ట్రైనీ కలెక్టర్ అజయ్ తో కలిసి పలు విభాగాలను తనిఖీ చేసి పరిశీలించారు. నగరపాలక సంస్థ సంధర్శనకు ముఖ్య అతిథిగా వచ్చిన డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి గౌతమ్ ఐఏఎస్ ను నగర ప్రథమ పౌరులు మేయర్ యాదగిరి సునీల్ రావు అందుబాటులో లేకపోవడంతో అందుబాటులో ఉన్న దాదాపు 25 మంది పాలకవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. సీడీఎంఏ అధికారి గౌతమ్ ఐఏఎస్ ను పలువురు కార్పోరేటర్లు శాలువాలతో సత్కరించి.పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నగరపాలక సంస్థ అభివృద్ధి పనులు, వివిధ గ్రాంట్ల నిధుల విడుదల విషయం పై మేయర్ సునీల్ రావు లెటర్ ప్యాడ్ మీద సీడీఎంఏ అధికారి గౌతమ్ వినతి పత్రం అందజేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సీడీఎంఏ అధికారి గౌతమ్ ఐఏఎస్ అందించిన వినతి పత్రం లో గత నాలుగున్నర సంవత్సరాల మా పాలకవర్గం ఆయాంలో నగర చాలా

మిగతా 2లో...



# అగ్రికల్చర్ ఆఫీసర్ గా ఎంపికైన గన్ను సింధూజ

**అగ్రికల్చర్ ఆఫీసర్ గా ఎంపికైన గన్ను సింధూజ**

**రాష్ట్ర వ్యాప్తంగా 148 పోస్టులలో ఓపెన్ కేటగిరీలో ఎంపిక**

**ఓపెన్ కేటగిరి లో స్టేట్ 31 ర్యాంక్**

**ధర్మపురి మండల వ్యవసాయ అధికారిగా నియామకం**

**బిఎస్సి అగ్రికల్చర్ లో యూనివర్సిటీ మొదటి ర్యాంక్**

**తండ్రి ఆశయసాధన కోసమే ఉద్యోగం సాధించాను... సింధూజ**

**సింధూజ ని అభినందించిన గ్రామస్తులు**

**జమ్మికుంట, అక్టోబర్16, ప్రజాజ్యోతి**

తెలంగాణ వ్యవసాయ, సహకార శాఖలో 148 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి టీఎస్పీఎస్సీ ఉద్యోగ ఎంపిక పరీక్ష నిర్వహించగా ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన గన్ను సింధూజ ఓపెన్ కేటగిరిలో 31ర్యాంకు సాధించి వ్యవసాయ అధికారిగా ఎంపికై బుధవారం ధర్మపురి మండల వ్యవసాయ అధికారిగా నియామక పత్రం పొంది జిల్లా వ్యవసాయ కార్యాలయంలో రిపోర్ట్ చేశారు..సిరిసేడు కి చెందిన గన్ను శ్యామ్ సుందర్ – అరుణ ల కుమార్తె గన్ను సింధూజ మొదటి నుండి చదువులో ముందుండేది..బి ఎస్ అగ్రికల్చర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్

మిగతా 2లో...

# జర్నలిస్టు యూసూఫ్ పై పెట్టిన అక్రమ కేసు తొలగించి విడుదల చేయాలి

## –టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు. సౌడమల్ల యోహాన్, ఏబూసి సంపత్



*జమ్మికుంట, అక్టోబర్16, ప్రజాజ్యోతి*

జర్నలిస్టు ఎండి యూసుఫ్ పై చందుర్తి పోలీసులు పెట్టిన అక్రమ కేసును తొలగించి, జైల్లో వున్న అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహాన్, ఏబూసి సంపత్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీసులు ఇటీవల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదని, ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి జర్నలిస్టు యూసుఫ్ పై తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు ఉండవని భావించామని, కానీ అక్రమ కేసుల బనాయింపులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే యూసుఫ్ ను విడుదల చేసి అక్రమ కేసు తొలగించాలని లేనిపక్షంలో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# ‘సర్పంచ్’ ఎన్నికలకు నోటిఫికేషన్ రాకముందే అభ్యర్థి హామీల వర్షం

## నన్ను గెలిపించండి..పది తరాలు గుర్తుండిపోయేలా అభివృద్ధి చేస్తా

## లస్మక్కపల్లి గ్రామంలో ప్రశాంత్ సొంత మేనిఫెస్టో విడుదల

*వీణవంక, అక్టోబర్16, ప్రజాజ్యోతి*



రాష్ట్రంలో ‘స్థానిక’ ఎన్నికలకు నగారా మోగాక ముందే వీణవంక మండలం లోని లస్మక్కపల్లి గ్రామంలో మద్దుల ప్రశాంత్ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించుకుంటు సొంత మేనిఫెస్టో విడుదల చేశారు..ఈ సందర్భంగా ప్రశాంత్ మేనిఫెస్టోలో తనను ఒకసారి ఆశీర్వదిస్తే..పది తరాలు గుర్తుండిపోయే విధంగా అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. గ్రామంలోని ప్రతి కుటుంబంలో ఆడపిల్లల పెండ్లి భారం కాకూడదనే ఉద్దేశంతోనే ఆడబిడ్డ పెండ్లికి కానుకగా రూ.2,016, గ్రామ ప్రజలందరికీ ఉచిత తాగునీరు, నిరుద్యోగ ఆడపడుచులకు టైలరింగ్ లో శిక్షణ, గ్రామంలో డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు, వీధిలైట్ల ఏర్పాటు, సీసీరోడ్ల నిర్మాణం, ప్రతినెల హెల్త్ క్యాంప్ ఏర్పాటు, ఏటా వినాయక మండపాల్లో అన్నప్రసాదం సొంత ఖర్చుతో ఏర్పాటు, మహిళా సంఘాల భవనాల ఏర్పాటుకు కృషి, అర్హులైన వారికి పించన్ వచ్చేలా కృషి, మూతపడిన స్కూల్ రీ ఓపెనింగ్, గ్రామస్తులెవరైనా చనిపోతే అంతిమ సంస్కారాల కోసం రూ.2వేల ఆర్థిక సాయం వంటి హామీల వర్షం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రశాంత్ విడుదల చేశారు. లస్మక్కపల్లి గ్రామంలో ఇప్పటికే పలు సామాజిక కార్యక్రమాలను ప్రశాంత్ చేపట్టారు. గ్రామానికి వచ్చే దారిలో అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపుతో పాటు రోడ్డు మార్గంలో సొంత నిధులతో మొరం పోయించడం, సీజనల్ వ్యాధుల నివారణ నేపథ్యంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు వంటివి ఏర్పాటు చేశాడు.. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో బరిలో నిలిచేందుకు సమాయత్తమవుతున్నారు. అయితే, కనీసంగా నోటిఫికేషన్ రాకముందే అభ్యర్థి గా ప్రకటించి ప్రశాంత్ సొంత మేనిఫెస్టో విడుదల చేయడం గ్రామంతో పాటు మండల, నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది.

# బీడీ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## –మహాసభల కరపత్రం ఆవిష్కరణ

## –ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు





*కోరుట్ల, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి*

జగిత్యాల జిల్లాలోని బీడీ పరిశ్రమలలో వివిధ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంక్షేమం కోసం హక్కుల కోసం నిరంతరం పోరాడే కార్మిక సంఘ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు తెలిపారు ఈ సందర్భంగా జిల్లాలోని కోరుట్ల డివిజన్ కేంద్రంలోని కామ్రేడ్ సిలివేరి ప్రభాకర్ భవన్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 1963 లో ఏఐటీయూసీ కి అనుబంధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీడీ కార్మిక సంఘాన్ని సి ప్రభాకర్ మరియు తన అనుచరులు కడకుంట్ల గంగారం మహబూబ్ అలీ కొక్కుల బుచ్చమ్మ త్వరగా నరసమ్మ గూడూరి గంగారం మార్గం రాజలింగం భోగ వెంకటి తదితర నేతలతో కార్మికుల ఐక్యపరిచి సంఘాన్ని ఏర్పాటు చేసి పల్లె నుండి ఢిల్లీ వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి కార్మికుల కొరకు అనేక హక్కులు సాధించ టానికి అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు ప్రధానంగా బీడీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం బోనస్ జాతీయ పండుగ ఆదివారాల పండుగ సెలవుల కూలితోపాటు ప్రతి ఏప్రిల్ నెలలో కరువు భత్యం పెంపుదల రెండు సంవత్సరాలకు ఒకసారి నూతన వేతన అగ్రిమెంట్ కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో బీడీ యజమానులతో అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర బీడీ కార్మిక సంఘానికి ఉందన్నారు అలాగే 1995లో కార్మికులకు పెన్షన్ చట్టం కూడా తెప్పించిన ఘనత పోరాట ఫలితమే అన్నారు ఈ ప్రాంతంలో వ్యవసాయం తర్వాత బీడీ పరిశ్రమపై ఆధారపడ్డటువంటి బీడీ కార్మికులు ఎంతో మంది ఉపాధి పొందుతున్నారన్నారు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నారు బీడీ రంగంలో పనిచేసే అన్ని వర్గాల కార్మికులకు కనీస వేతన జీవో ఇప్పటికే అమలు లేదన్నారు నెలలో 20 రోజుల పనిని కల్పించవలసి ఉండగా కొన్ని కంపెనీలు పది రోజుల పని దినమే ఇస్తున్నారని దీని వాళ్ళ ఆర్థికంగా కార్మికులు నష్టపోతున్నారన్నారు బీడీ పరిశ్రమపై అనేక అంచల్ విధిస్తూ బీడీ కట్టలపై డేంజర్ గుర్తులు ముద్దించాలని కేంద్రం ఆంక్షలు విధించింది అన్నారు బీడీ అమ్మకాలపై కొనుగోలపై కూడా జీఎస్టి పెంచి పరిశ్రమను పెంచకుండా నిర్వీరం చేస్తుందన్నారు బీడీ సంక్షేమ ఆస్పత్రిలో తగిన నిధులు కేటాయించకుండా సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు కేంద్రంలోని ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఈపీఎఫ్ఓ సంస్థల ట్రస్ట్ బోర్డ్ కనీస పెన్షన్ 6000 రూపాయలు ఇస్తామని గత పది సంవత్సరాల నుండి అమలు చేయడం లేదన్నారు అలాగే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు హామీ మేరకు జీవనభృతి కార్మికులకు 2000 నుండి 4000 రూపాయలకు పెంచుతామన్న హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు అర్హులైన పేదవారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని అలాగే స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని ఇచ్చిన హామీని సంవత్సరమైనా అమలు చేయలేదని అన్నారు ఈ సమస్యలన్నిటి పైన బీడీ కార్మిక సంఘం జిల్లా మహాసభలు ఈనెల 26న జిల్లాలోని మల్యాల మండల కేంద్రంలో ర్యాలీ బహిరంగ సభ చేపట్టి కార్మికుల సమస్యలు పరిష్కారం చేపట్టాలని మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ మహా సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ నేత మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి , ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి , చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భోగ గోవర్ధన్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కుల శాంత ,ఉపాధ్యక్షులు చిన్న విశ్వనాథం, కార్యదర్శి ఎండి ముక్రం ,మాజీ జిల్లా అధ్యక్షులు ఎండి మౌలానా, ఎన్నం రాదా, వడ్ల భాగమ్మ, ఎన్నం రాజగంగు, ఎండి సమీర్, తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి...



(మొదటి పేజీ తరువాయి...)

అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పట్టణ ప్రగతి, సీఎం అస్యూరెన్స్, వివిధ గ్రాంట్స్, స్మార్ట్ సిటీ నిధులతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. నగర వ్యాప్తంగా 60 డివిజన్ లలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. అంతే కాకుండా నగరపాలక సంస్థ కు స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ర్యాంకులతో పాటు వాటర్ +, సాయి మిత్ర సురక్షా చాలేంజ్ లో ఎన్నో అవార్డులతో పాటు నగధు బహుమతి, ర్యాంకులు వచ్చాయని తెలిపారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా నగర ప్రజలకు ప్రతి రోజు మంచి నీరు సరఫరా చేస్తున్న ఏకైక నగరం కరీంనగర్ నగరపాలక సంస్థ అని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాల జాతర జరిగిన కరీంనగర్ నగరపాలక సంస్థకు నిధుల విడుదల కాకపోవడంతో పలు అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే పట్టణ ప్రగతి నిధులు విడుదల కావాల్సి ఉందని, జీవో నెం 65 కింద గత ప్రభుత్వం సాంక్షన్ చేసిన పనులు పూర్తవగా వాటికి సంబంధించిన నిధుల విడుదల చేయాలని తెలిపారు. నగరంలో చేపట్టిన సీఎం అస్యూరెన్స్ పనులు కూడ సరైన నిధులు విడుదల కాక వాటి పనులు పూర్తిగా నిలిచిపోయాయని నిధులు వస్తే గానీ కాంట్రాక్టర్లు పని చేసే పరిస్థితి లేదని వాటిని కూడ విడుదల చేసి పనులు కొనసాగేల చర్యలు తీస్కోవాలని కోరారు. నగరపాలక సంస్థ అభివృద్ధి కి వివిధ గ్రాంట్ల రూపంలొ వచ్చే నిధులను కూడ సకాలంలో విడుదల చేయడంలో సహకరించాలని సీడీఎంఏ అధికారి గౌతమ్ ఐఏఎస్ ను వినతి పత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ ఆఫీసర్ గా ఎంపికైన గన్ను సింధూజ



(మొదటి పేజీ తరువాయి...)

యూనివర్సిటీలో 2021 లో చదివి యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించింది.. 2023 మే నెలలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన పోటీ పరీక్షలో హాజరు కాగా 2024 జూన్ లో వచ్చిన ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో ఓపెన్ కేటగిరిలో 31 ర్యాంకు సాధించి ఉద్యోగం కైవసం చేసుకుంది.....వైశ్య కుటుంబానికి చెందిన తండ్రి గన్ను శ్యామ్ సుందర్ ఫర్టిలైజర్ షాప్ ద్వారా ఎంతో మంది రైతులకు సేవలను అందిస్తూ రైతులు పడే కష్టాన్ని స్వయంగా చూసి తన కూతురు సింధూజ ను ఎట్లయినా వ్యవసాయ అధికారిగా చేసి రైతులకు సేవలందించాలనే దృక్పథంతో సింధూజ ను బిఎస్సి అగ్రికల్చర్ చదివించి పోటీ పరీక్షలకు తానే స్వయంగా తీసుకెళ్తూ ప్రిపేర్ చేపించేవాడు.. రెండు సంవత్సరాల క్రితం కూతురు సింధూజ ను పోటీ పరీక్షలకు హాజరయ్యేందుకు ఉదయం హన్మకొండ సెంటర్ కి తీసుకెళ్తుండగా గూడూరు అంబాల గ్రామల మధ్య బస్సు యాక్సిడెంట్ లో తండ్రి తన కాళ్ళ ముందే మృతి చెందాగా గుండె నిబ్బరం చేసుకొని సింధుజ తన తండ్రి ఆశయాలను నిలబెట్టాలనేటువంటి సంకల్పంతో తను ఎలాగైనా అగ్రికల్చర్ ఆఫీసర్ కావాలనేటువంటి లక్ష్యంతో నేడు వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించి తండ్రి ఆశయాలను నిలబెట్టింది..ఈ సందర్భంగా సింధుజ మాట్లాడుతూ భవిష్యత్తులో రైతులకు సేవలు అదించడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.. సిరిసేడు గ్రామంలో మొట్టమొదటిసారి వ్యవసాయ శాఖలో ఉద్యోగం సాధించిన సింధుజను విద్యాభిమానులు, గ్రామస్తులు అభినందించారు..

# మిస్డ్ కాల్ చేయండి - ఓటు నమోదు పొందండి

## పట్టభద్రుల సౌకర్యార్థం మొబైల్ నంబర్ 9240021444

## మిస్డ్ కాల్ క్యాంపియన్ పోస్టర్ ను ఆవిష్కరించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో:




పట్టభద్రుల ఓటరు నమోదు సులభతరం చేసేందుకు మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఒక మొబైల్ నెంబర్ ను ఏర్పాటు చేశామని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం కరీంనగర్ అల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్ లో పట్టబద్రుల ఓటు నమోదు కోసం మిస్డ్ కాల్ క్యాంపియన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రుల ఓటు వ్ నమోదు కోసం మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటు నమోదు చేసుకునేందుకు 50 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని వెల్లడించారు.తాము కేటాయించిన నంబర్ 9240021444 కు మిస్డ్ కాల్ చేసినట్లయితే తమ సిబ్బంది అందుబాటులోకి వచ్చి ఓటు నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు..ఓటరు నమోదుకు ఒక కలర్ ఫోటో తో పాటు ,ఆన్ లైన్ ఒరిజినల్ డిగ్రీ మెమోను అప్ లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు. గతంలో 1,లక్ష 97 వేల పట్టబద్రులు మాత్రమే ఓటర్లుగా నమోదు కాబడ్డారని ఇప్పుడు 4లక్షల సభ్యత్వ నమోదు టార్గెట్ గా పనిచేస్తున్నామని వెల్లడించారు

**- ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు నిధుల విడుదలకు సహకరిస్తా..**

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ ,పీజీ కళాశాలల యాజమాన్యాల ఫీజు రియంబర్స్ మెంటు నిధులు విడుదల గాక ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ..ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. కళాశాల యాజమాన్యం సమన్వయం పాటించాలని కోరారు...గత నెల రోజులుగా ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ ,నిజామాబాద్ మెదక్ జిల్లాల వ్యాప్తంగా ఓటర్ నమోదు అవగాహన కోసం పర్యటించానని చాలామంది ఉద్యోగులు ,నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని వారి సమస్యలను పరిష్కరించేందుకు శాసనమండలిలో పట్టభద్రుల గొంతుకనవుతానని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్నడిఏ ల మంజూరు కి కృషి చేస్తానని అన్నారు... పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత కోసం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక యాప్ ను రూపొందిస్తున్నట్టు వెల్లడించారు.. ఈ యాప్ ద్వారా నిరుద్యోగులకు 6 నెలలు ఉచిత శిక్షణ ఇస్తామని వెల్లడించారు.. తనను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉమ్మడి నాలుగు జిల్లాలలో యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.. తాను ఎమ్మెల్సీగా ఏ పార్టీ నుండి పోటీ చేస్తారు అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ..ప్రస్తుతం తాను సభ్యత్వ నమోదు పై దృష్టి పెట్టినట్టు పేర్కొన్నారు.. ఓ ప్రధాన పార్టీ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు.. పార్టీ టికెట్ రానట్లయితే స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు కూడా సిద్ధమైనట్టు వెల్లడించారు.

# ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా నిర్వహించాలి

## భాజపా జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్

హుజురాబాద్, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి



హుజరాబాద్ మండలంలోని పెద్ద పాపయ్య పల్లె గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ మాట్లాడుతూ,హుజరాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ కమిటీలపై గందరగోళం అన్నారు.రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసే ఇందిరమ్మ కమిటీలపై ఈ నెల 11న ఆర్ అండ్ బి చీఫ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్ గ్రామాలు, మున్సిపల్ వార్డులలో ఇందిరమ్మ కమిటీలు వేయాలని జీవో ఎంఎస్ నెంబర్ 33 జీవో జారీ చేశారన్నారు. ఇందులో గ్రామ పంచాయతీ లెవల్లో సర్పంచ్ లేదా స్పెషల్ ఆఫీసర్ చైర్మన్గా, పంచాయతీ కార్యదర్శి కన్వీనర్ గా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్లకు సంబంధించిన ఇద్దరు మహిళలను సభ్యులుగా, గ్రామంలో అభివృద్ధి పై అవగాహన ఉన్న ముగ్గురు అందులో ఒకరు ఓపెన్ కేటగిరి నుండి మరొకరు బీసీ నుండి ఒకరిని ఎస్సీ నుండి తీసుకొని కమిటీ వేయాలన్నారు. మున్సిపాలిటీలో వార్డ్ కౌన్సిలర్ చైర్మన్గా, వార్డ్ ఆఫీసర్ కన్వీనర్ గా, ఇద్దరు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, వార్డ్ అభివృద్ధి కోరుకునే ముగ్గురు ఒకరు జనరల్ కేటగిరి నుండి ఒకరు బీసీ నుండి ఒకరిని ఎస్సీ నుండి ఎన్నుకోవాలన్నారు.గ్రామ పంచాయతీలు అయితే గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామస్తులందరి సమక్షంలో ఏలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా ఎన్నుకోవాలి. మున్సిపాలిటీలో అయితే మున్సిపల్ వార్డు సమావేశం ఏర్పాటు చేసి పైన తెలిపిన కమిటీని ఎన్నుకోవాలి. కానీ.. హుజురాబాద్ నియోజకవర్గంలో అందుకు భిన్నంగా రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హుజరాబాద్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామానికి ఐదుగురు చొప్పున లిస్టు తీసుకుని కలెక్టర్ కి అందజేశారన్నారు. అలాగే కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి గ్రామానికి ఐదుగురు చొప్పున కాంగ్రెస్ కార్యకర్తలను సెలెక్ట్ చేసి కలెక్టర్ కి పంపారు. అంటే కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు మాత్రమే కమిటీలలో ఉండాలని పేద ప్రజలకు ఇచ్చే ఇండ్లలో ఇందిరమ్మ కమిటీలో పారదర్శకంగా నిర్వహించాల్సి ఉండగా..హుజురాబాద్ నియోజకవర్గంలో ఎవరికి వారే యమునా తీరు అన్నట్టుగా కమిటీలు వేసి కలెక్టర్కు పంపించడం భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి వెంటనే గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలు వేస్తే గ్రామాలలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అంది నిజమైన పేదలు లబ్ధి పొందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కానీ బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలతో కమిటీలు వేస్తే గ్రామాలలో చిల్లర రాజకీయాలు మొదలవుతాయన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పారదర్శకంగా వార్డు సర్వసభ్య సమావేశం, గ్రామ పంచాయతీలలో గ్రామసభ ఏర్పాటు చేసి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలనన్నారు. లేనియెడల భాజపా ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాముల కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నర్ర శ్రీనివాసరెడ్డి, మహిళా నాయకురాలు లక్ష్మి, నారాయణ రెడ్డి, కొండల్ రెడ్డి, ముప్పు మహేష్, నరేడ్ల చైతన్య రెడ్డి, కొంకటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా విక్రయిస్తున్న ఇరువురి అరెస్ట్

సుల్తానాబాద్, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి



గుడుంబా విక్రయిస్తున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ముందు బైండోవర్ పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్,ఎస్సై కె ఎస్ ఎస్ ఎన్ రాజు,లు తెలిపారు.మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీకి చెందిన బండారి స్వాతి, వడ్డెర కాలనీ శాంతినగర్ కు చెందిన కోట స్వరూప, గతంలో గుడుంబా విక్రయించగా అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు తహసిల్దార్ ముందు హాజరు పరచడంతో మరోసారి గుడుంబా విక్రయించమని ఒప్పుకొని వచ్చి మళ్లీ గుడుంబా విక్రయించడంతో బుధవారం ఇరువురిని అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ముందు హాజరుపరచగా విక్రయదారులు ఇరువురిని మందలించి గతంలో చేసిన తప్పిదం మళ్లీ చేయడంతో వారిని రిమాండ్ తరలించాలని ఆదేశించడంతో ఎస్సై రాజు, కరీంనగర్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

# మృతి చెందిన రవి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



వీణవంక, అక్టోబర్16, ప్రజాజ్యోతి

వీణవంక మండల పరిధిలోని ఎల్బాక గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మద్దెల రవి చనిపోయిన విషయం తెలియగానే హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎలబాక గ్రామానికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే మన కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట ఫ్యాక్స్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కొత్తిరెడ్డి కాంతారెడ్డి,కోట శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.

# అమ్మ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



వీణవంక, అక్టోబర్16, ప్రజాజ్యోతి

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మీస వెంకటేష్ గత పది రోజుల క్రితం మరణించినాడు.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు బుధవారం రోజున తన దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేసినారు. అదేవిధంగా మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి 5000/–ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక,అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ భవిష్యత్తులో నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహకారం అందిస్తామని,మృతుడి పిల్లలకు విద్య పరంగా ఏదైనా అవసరం వచ్చినప్పుడు ఆర్థిక సహాయం అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ముద్దసాని బిక్షపతి, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్,మాజీ మూడవ వార్డు మెంబర్ స్వరూప చంద్రయ్య,వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, సభ్యులు దూలం సురేష్ ,గంధం సుమన్, రాయణవేణిసంపత్, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన భూమిని కాపాడండి

సుల్తానాబాద్ , అక్టోబర్ 16, ప్రజా జ్యోతి



సుల్తానాబాద్ మండలం లోని రాముని పల్లి గ్రామంలో సబ్ స్టేషన్ పక్కన ఉన్నటువంటి 288 సర్వే నెంబర్లు గల దాదాపు 20 గుంటల పరంపోగు భూమిని ఓ బడా బాబు కబ్జా చేశారంటూ సుల్తానాబాద్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ధర్మసమాజ పార్టీ జిల్లా కార్యదర్శి ఆవునూరి సతీష్ ఈ సందర్భంగా ఆవునూరి సతీష్ మాట్లాడుతూ పేద ప్రజలకు అందాల్సిన భూమిని ఓ బడ బాబు కబ్జా చేసి చుట్టూరుగా బౌండరీ ని ఏర్పాటు చేశారని కబ్జా చేసిన వ్యక్తి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు లేనియెడల ఆందోళన చేపడతామని తెలిపారు.

## తల్లిదండ్రులు లేని చిన్నారికి ఆర్థిక సాయం

### రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ



**సుల్తానాబాద్ , అక్టోబర్ 16, ప్రజా జ్యోతి**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసల గ్రామానికి చెందిన స్వర్గీయ. మమత గత కొద్ది సంవత్సరాల క్రితం మరణించడం జరిగింది అలాగే తండ్రి వెంగళ తిరుపతి గత 20రోజుల క్రితం మరణించడంతో వారి ఏకైక కూతురు అయిన వెంగళ హర్షిత చిన్నారి అనాధగా మిగిలినది తనకు మిర్యాలగూడ లోని జేఎన్టీయూసీలో ఇంజనీరింగ్ కు సీటు రావడంతో కడు నిరుపేద కుటుంబంలో ఉన్న తను ఉన్నత చదువుల కోసం చదువుకోవాలని ఆశతో తను యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ ని ఆశ్రయించగా తాను తక్షణమే స్పందించి సుల్తానాబాద్ పట్టణం గాంధీనగర్ కు చెందిన సామాజిక కార్యకర్తలు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులకు విషయం తెలపగా ఈ సంవత్సరానికి ₹10,000 రూపాయలు.అలాగే మరి మూడు సంవత్సరాలకు సంవత్సరానికి 5000 రూపాయల చొప్పున అందిస్తామని ప్రస్తుతం పదివేల రూపాయలు ఈ సంవత్సరానికి అందించడం జరిగింది అలాగే ఈ చిన్నారి చదువుల తల్లి సరస్వతికి హర్షితకు చదువుకోవడం కోసం తను ఉండడం వసతి కోసం తన ఖర్చుల నిమిత్తమై మనసున్న మహారాజులు పెద్ద మనసుతోటి వీలైనంత వరకు ఆర్థిక సహాయం అందించాలని కోరినారు హర్షిత గూగుల్ పే ఫోన్ పే నెంబర్.8309778260. కు వీలైనంతవరకు సహాయం అందించి చిన్నారికి మనందరం ఉన్నాము అని భరోసా కలిగిస్తూ ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పూసల గ్రామానికి చెందిన.. వడ్నాల రమేష్..వెంగళ స్రవంతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ ప్రారంభించిన పురుమల్ల శ్రీనివాస్



**కరీంనగర్ రూరల్, అక్టోబర్16, ప్రజాజ్యోతి**

కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ లో ఎస్డిఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, హైమాస్ట్ లైట్లను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన జిమ్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు,తెల్లవారుజామున లేచి యోగ,వ్యాయామాలు,జిమ్ తప్పకుండా చేస్తే అనారోగ్యాల బారిన పడకుండా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏమ్మెల్సీ జీవన్ రెడ్డి గ్రాంట్ నుండి ఉక్యాలువ రోడ్డుకు సీసీ రోడ్డు మంజూరు



**ప్రజాజ్యోతి ii అల్లీపూర్**

గ్రామంలో ఏమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి గ్రాంట్ నుండి ఎన్నో ఏళ్ల నుండి ఇబ్బంది పడుతున్న ఉగి కాలువ ఏరియాలో సీసీ రోడ్ నిర్మాణ పనులు మొదలు చేశారు..ఇట్టి కార్యక్రమం లో మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి , గామ కార్యదర్శి , కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో విద్యార్థుల నిరసన ర్యాలీ

### మద్దతు తెలిపిన ప్రవేట్ జూనియర్ కళాశాలలు

### ఫీజు రీయింబర్స్ మెంట్ రాక అవస్థలు

### ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా స్పందన కరువు





**జమ్మికుంట, అక్టోబర్16, ప్రజా జ్యోతి**

తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు రీయింబర్స్ మెంట్ రాక ఫీజులు తాము చెల్లించలేక గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నామని 3 సంవత్సరాల నుండి చెల్లించని ఫిజు రీయిం బర్స్ మెంట్ వెంటనే ప్రభుత్వం విడుదల చేసి గ్రామీణ ప్రాంత విద్యార్థులను అండగా ఉండాలని కోరారు...తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక బంద్ 3వ రోజు కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల యాజమాన్యం విద్యార్థులు చేస్తున్న నిరసన ర్యాలీకి మద్దతుగా స్థానిక స్రవంతి జూనియర్ కళాశాల విద్యార్థులు, కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు,విస్ డమ్ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా చుట్టూ మానవహారంగా నిలిచి పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు... చాణక్య డిగ్రీ కళాశాల డైరెక్టర్, విస్ డమ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వారా ఎంతోమంది గ్రామీణ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు చేస్తున్నారని, కానీ గత 3సంవత్సరాలు గా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్లు సకాలంలో చెల్లించక జమ్మికుంట పట్టణంలో 5ప్రవేట్ డిగ్రీ కళాశాలలకు 2 డిగ్రీ కళాశాలలు మాత్రమే నిర్వహిస్తున్నారని, 10 ప్రైవేటు జూనియర్ కళాశాలలో కేవలం 3 జూనియర్ కళాశాలలు మాత్రమే కొనసాగుతున్నాయని భవిష్యత్తులో కూడా ఇలాగే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ గనుక సకాలంలో చెల్లించినట్లయితే జమ్మికుంట పట్టణంలో ఏ ప్రైవేట్ కళాశాలలు కొనసాగయని ఆవేదన వ్యక్తం చేశారు..తెలంగాణ లో చాలా వరకు డిగ్రీ పిజి కళాశాలలు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్ పైన మాత్రమే కళాశాలల నిర్వహణ, విద్యాబోధన జరుగుతుందని కానీ గత మూడు సంవత్సరాలుగా కళాశాలలకు రావాల్సిన పీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించక పోవడం వలన ప్రైవేటు కళాశాల భవనాల అద్దె కట్టలేక,అధ్యాపకులకు జీతాలు చెల్లించలేక,ఇతర ఖర్చులు చెల్లించడానికి డబ్బులు లేక కళాశాలలు మూతపడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు...తెలంగాణ ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి విద్యార్థుల కు కావలసిన ఉచిత విద్య పై దృష్టిసారించి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్రవంతి జూనియర్ కళాశాల డైరెక్టర్ కొండ విజయ్, కాకతీయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జెర్రిపోతుల రవి బాబు,చాణక్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ శివ,అధ్యాపకులు సునీత రెడ్డి, మంజూష,శ్రావణి,దేవేందర్,సమ్మయ్య, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యను వ్యాపారంగా చేసుకునే ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి సరికారు

### పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించే ముందు నిరుద్యోగుల, ఉపాధ్యాయుల బాధలను గుర్తు చేసుకోండి

### సామాజిక కార్యకర్త – గట్టు సాయిరాం

**జమ్మికుంట, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి**



కరీంనగర్ , ఆది లాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో జోరుగా హామీలు ఇస్తూ ప్రచారం కొనసాగిస్తున్న అభ్యర్థులు. ఈ హామీలన్నీ ఎన్నికలు ముగిసే వరకే.. ఎన్నికలు ముగిసినంక కూడా ఉంటాయా... ఏక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు చందంగా ప్రవర్తిస్తారు గెలుపొందిన అభ్యర్థులు కొంత మంది. అభ్యర్థులు నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని, ఇంకొంత మంది అభ్యర్థులు ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తామని. ఇలాంటి అబద్దాల మాటలతో ఉపాధ్యాయులను,నిరుద్యోగులను మోసం చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఒక ప్రకటన ద్వారా సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి గతంలో నిరుద్యోగులు, ప్రైవేటు ఉపాధ్యాయులకు సమస్యలు వచ్చినప్పుడు నువ్వు ఎక్కడున్నావని మండి పడ్డారు. నేను అడుగుతున్నా ను నీది ఒక ప్రైవేట్ సంస్థ నీ సంస్థలో అనేక మంది ఉపాధ్యాయులు బాధపడుతున్నారు. లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేసే నువ్వు నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు న్యాయం చేస్తావా అని ఎద్దేవ చేశారు. నీ విద్యాసంస్థలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు ఒక్క రూపాయి ఫీజు తక్కువ చేయండని వస్తే నువ్వు అందుబాటులో ఉండని పరిస్థితి. అలాంటిది నువ్వు ఈ నిరుద్యోగుల కోసం ఈ ఉపాధ్యాయుల కోసం అండగా ఉంటానంటే ఎలా నమ్మాలని ప్రశ్నించారు. ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ఇప్పటికైనా ఈ మాయ మాటలు, కల్లిబొల్లి మాటలు మాని నమ్మకం కలిగించే మాటలతో ప్రచారం కొనసాగించాలన్నారు. నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ గా పోటీ చేయడానికి అర్హుడు కాదన్నారు. నిరుద్యోగులారా గతంలో మీరు ఓటు వేసి గెలిపించిన అభ్యర్థి మీకు ఇంత వరకు న్యాయం చేశారా అని గుర్తు చేసుకుని సరైన వ్యక్తికి ఓటు వేసి. మీ సమస్యలకు అడ్డుకట్టలాగా నిలబడే నమ్మకమైన వ్యక్తికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కనుకులలో న్యాయ విజ్ఞాన సదస్సు

**సుల్తానాబాద్ , అక్టోబర్ 16, ప్రజా జ్యోతి**



మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కనుకుల గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ప్రతి మారుమూల గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలనే ఉద్దేశ్యంతో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లో కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు కు సంబంధించి సుల్తానాబాద్ కోర్టులో న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించినట్లయితే తగు న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. గ్రామాల్లో వివిధ పనులకు వెళ్ళే కార్మికులకు ప్రభుత్వం భీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వరకట్నానికి అరికట్టాలని గ్రామ ప్రజలకు పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ ఆవుల లక్ష్మీరాజం, లోక్ అదాలత్ సభ్యులు ఆలూరి శ్రీనివాసరావు, న్యాయవాదులు మేకల తిరుపతి రెడ్డి, ఆకారపు సరోత్తం రెడ్డి, నేరెళ్ల శంకరయ్య, గ్రామ కార్యదర్శి రాధ లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# మగ్గం వర్క్ తో స్వయం ఉపాధికి బాటలు

★ మల్కాపూర్ లో మగ్గం వర్క్ శిక్షణ సెంటర్ ప్రారంభోత్సవం..

శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని పిలుపు..




**చిగురుమామిడి, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి**

మహిళలు మగ్గం వర్క్ నేర్చుకొని స్వయం ఉపాధికి బాటలు వేసుకోవాలని బై రైడ్ డైరెక్టర్ నాగరాజు కుమార్ తెలిపారు.బుధవారం కరీంనగర్ మండలం మల్కాపూర్ గ్రామంలో బై రాడ్ వారి ఆర్థిక సహకారంతో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మగ్గం వర్క్ శిక్షణ కార్యక్రమాన్ని బైరైడ్ డైరెక్టర్ నాగరాజు కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి బైరైడ్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ మహిళలు మగ్గం వర్క్ ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని,ఈ శిక్షణకార్యక్రమాము 40రోజులపాటు కొనసాగుతుందన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఉచిత రా మెటీరియల్ తోపాటు ఉచిత భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే శిక్షణ అనంతరం సర్టిఫికెట్లను అందజేయడంతో పాటు వారికి ఉపాధికి అవకాశమార్గాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.కరీంనగర్ ఎల్డిఎం ఆంజనేయులు మాట్లాడుతూ మహిళలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని,వారికి కావలసిన ఉపాధిఅవకాశాలను ఏర్పరుచుకోవాలని,శిక్షణ అనంతరం మా యొక్క బ్యాంకుల ద్వారా మగ్గం వర్క్ షాప్ ఏర్పాటు చేసే మహిళలకు జెఎల్ జి గ్రూపుల ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మహిళా సంఘాలకు ఎక్కువ మొత్తంలో ఎలాంటి పూచికత్తులు లేకుండా బ్యాంకులో రుణాలను శ్రీశక్తి కార్యక్రమం ద్వారా అందించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అలాగే ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు మేనేజర్ కృష్ణ మా బ్యాంకు ద్వారా మగ్గం వర్క్ నేర్చుకున్న వారికి లోన్స్ ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్, జన వికాస కోఆర్డినేటర్ రాజు జనవికాస ట్రైలర్ మనీషా,మగ్గం వర్క్ బైరైడ్ ట్రైనర్ సూర్య కుమారి,60మంది మహిళా సంఘాల సభ్యులు,సిఏలు వివోఏ జ్యోతి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంను కలిసిన నవాబుపేట కాంగ్రెస్ నాయకులు

### గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రికి వినతి

**చిగురుమామిడి , అక్టోబర్ 16, ప్రజాజ్యోతి**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను నవాబుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఠాగూర్ నరేందర్ సింగ్ లు బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నవాబుపేట గ్రామ అభివృద్ధి కోసం ఎలక్షన్ ప్రచార ర్యాలీలో నవాబుపేట నుండి పొట్లపల్లి రోడ్డు కోసం గతంలో గ్రామ పక్షాన తెలియపరచడం జరిగిందని,రాజరాజేశ్వరి దర్శనం సులభతరం చేయగలరని విన్నపించినట్లు పేర్కొన్నారు.నవాబ్ పేట గ్రామంలో తక్కల్లకుంట కలదని అకుంటను బతుకమ్మకుంటగా చేయుటకు నిధులు మంజూరు,లైటింగ్ ఏర్పాటు చేయించగలరని మంత్రిని కోరినట్లు చెప్పారు.ఈ కుంటను అనుకొని పెద్దమ్మ గుడి,మహంకాళి అమ్మవారి ఆలయం ఉందని ఆట్టి చెరువును అభివృద్ధి చేయలని,సుందరగిరి రోడ్డులో గల ఎల్లమ్మ గుడి వద్ద ఐమాక్స్ లైట్లు ఏర్పాట్లు చేయించాలని మంత్రికి వివరించినట్లు పేర్కొన్నారు.మల్లికార్జున స్వామి గుడి వద్ద హైమాక్స్ లైట్లు ఏర్పాటు ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు,డ్రైనేజీ ఏర్పాట్లు చేయగలరని విన్నపించుకోవడం జరిగిందని చెప్పారు.మంత్రి సానుకూలంగా స్పందించి,సంబంధిత పై అధికారులను ఆదేశించినట్లు శ్రీనివాసరెడ్డి,ఠాగూర్ నరేందర్ సింగ్ తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మంత్రి పొన్నం ప్రభాకర్ తోనే సాధ్యమవుతుందని వారు స్పష్టం చేశారు.

# బదిలీపై వెళ్లిన విద్యుత్ లైన్ మెన్ కి సన్మానం

**జమ్మికుంట, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి**



తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ శాఖ సాదారణ బదిలీ లో భాగంగా ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు లైన్ మెన్ గా పనిచేసిన రౌతు మోహన్ కి వావిలాల కు బదిలీ కాగా గ్రామస్తులు ఘనంగా సన్మానించారు..లైన్ మెన్ రౌతు మోహన్ విధి నిర్వహణలో భాగంగా 3సంవత్సరాల క్రితం బదిలీ పై సిరిసేడు కి వచ్చారు.. మూడు సంవత్సరాల నుండి రైతులకు,గ్రామ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసిన సందర్భంగా గ్రామస్థులు మోహన్ కి శాలువ తో ఘనంగా సన్మానించారు.. కల్లుపల్లి గ్రామ లైన్ మెన్ గా పనిచేసిన శ్రీనివాస్ సిరిసేడు కి బదిలీ కాగా అతనికి ఆహ్వానం పలుకుతూ సన్మానించారు.. ఈ సందర్భంగా లైన్ మెన్ మోహన్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా విధినిర్వహణలో తనకు సహాయ సహకారాలు అందించిన గ్రామ ప్రజలకు రైతులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో వంగ రామకృష్ణ, ముస్తఫా ఖాన్,మరిగిద్ద మొగిలి, పర్కాల విజయ్,రఫీ, మండల జయ మూర్తి,రెడ్డి సారంగం,మురహరి రాజు, మెస్త్రి సారయ్య,బొమ్మడి సతీష్, భోగం శ్యామ్,భోగం అరుణ్ తదితరులు పాల్గొన్నారు..

# ఆర్చరీ పోటీలో రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడల్ సాధించిన లింగం శ్రీహన్స్

**ముత్తారం,అక్టోబర్ 16, ప్రజా జ్యోతి**




ఈనెల 15,16 లో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లో జరిగిన (ఎస్ఎఫ్ఏ) స్పోర్ట్స్ ఫర్ ఆల్ చాంపియన్ షిప్ లో భాగంగా ఆర్చరీ విభాగంలో యు-10 కాంపౌండ్ విభాగం లో ముత్తారం మండలం సీతంపేట గ్రామానికి చెందిన లింగం శ్రీనివాస్ కుమారుడు లింగం శ్రీహన్స్ కార్తికేయ 12 రౌండ్లలో హోరా హోరిగా జరిగిన పోటీలో అత్యధిక పాయింట్లతో గోల్డ్ మెడల్ సాధించాడు.ఈ సందర్భంగా కోచ్ డి.శ్రీనివాస్ కి తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. అలా గే కరీంనగర్ పోలీసు కమిషనరేటు నుండి అభినందనలు తెలియజేశారు.

# జంబుద్వీప మహాకవి చక్రవర్తి ఎర్ర ఉపాలి విగ్రహ ఆవిష్కరణకు కరపత్రాల ఆవిష్కరణ



**హుజురాబాద్, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో అక్టోబర్ 27 నాడు జంబుద్వీప మహాకవి చక్రవర్తి ఎర్ర ఉపాలి విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కరపత్రాల ఆవిష్కరణలో భాగంగా బుధవారం హుజురాబాద్ పట్టణంలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజాస్వామ్యవా దులు, ప్రజా సంఘాలు, బహుజన మేధావులు, కళా సంఘాలు, ఇంటలెక్చువల్, మేధావులు పెద్ద ఎత్తున కదిలి వచ్చి ఎర్ర ఉపాలి విగ్రహావిష్కరణ విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎర్ర ఉపాలి కుమారుడు ఎర్ర సూర్య,ప్రముఖ బహుజన వాగ్గేయకారుడు మచ్చ దేవేందర్,ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, తునికి సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్, మోరె సతీష్, భీమోజు సదానందం, ఆకినపల్లి ప్రవీణ్, మిడిదొడ్డు శ్రీనివాస్, రామగిరి అంకుస్, పులి ప్రకాష్, తిప్పారపు భువనచంద్ర, అరికెళ్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు తల్లిదండ్రుల కల సహకారం చేయాలి

### విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### వీణవంక ఎస్సై తోట తిరుపతి





**వీణవంక , అక్టోబర్ 16, ప్రజాజ్యోతి**

చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై తోట తిరుపతి అన్నారు. బుధవారం వీణవంక మండల పరిధిలోని ఘన్ముక్ల మోడల్ స్కూల్లో ఎస్సై తోట తిరుపతి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ టెన్త్ క్లాస్ విద్యార్థులకు డ్రగ్స్ పై గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై తోట తిరుపతి మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రుల కల సహకారం చేసే దిశగా అడుగులు వేయాలని సూచించారు.అందుకు అనుగుణంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలామంది గంజాయి,డ్రగ్స్ వినియోగించడం వల్ల దానికి బానిసై చెడు అలవాట్లకు లోనై ఏం చేస్తారో తెలియని పరిస్థితులు ఉంటారని అన్నారు.అమ్మాయిలు రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎవరైనా చెడుగా మాట్లాడిన బెదిరించిన వెంబడిపడిన వెంటనే డయల్ యువర్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసినప్పుడు ఎలాంటి సమాచారం ఇవ్వకూడదని ఇస్తే సైబర్ నేరగాళ్లు మోసం చేస్తారని పేర్కొన్నారు.ఏలాంటి సమాచారం ఎవరికి ఇవ్వవద్దని గుర్తుతెలియని ఫోన్ కాల్ వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఊర్లలో ఎవరైనా గంజాయికి బానిసైనట్లు తెలిసినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మోయిజ్,మోడల్ స్కూల్ స్టాఫ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.